కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీరస్తు

శ్రీ బిల్వాష్టకమ్

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

"ఏకబిల్వం శివార్పణం" అని మారేడు దళాలతో శివుని పూజిస్తాము. **2**

మూడు దళములు కలసి ఒక్క అండముననే ఉండును. కావున, దీనికి బిల్వము అని పేరు వచ్చింది. ఈ మూడు రేకులకు ఆధ్యాత్మికంగా ..."**పూజకుడు - పూజ్యము - పూజ**"

::: "**స్తోత్రము - స్తుత్యము - స్తుతి**" /// "**జ్ఞాత - జ్ఞేయము - జ్ఞానము**"

అని అర్థాలు చెప్పుచున్నారు. ఈ విధంగా (3×3) మూడు, మూడును వేర్వేరుగా భావించుటయే త్రిపుటిజ్ఞానము. ఇదియే అజ్ఞానము. వేరువేరుగా కనిపించినను, ఆధారకాండము ఒక్కటే అయినట్లు, "ఓ మహాదేవా॥" సృష్టి, స్థితి, లయ కారకుడవైన నీవే 'మారేడుదళము" నందు మూడు పత్రములుగా వేరువేరుగా వున్నట్లు తోచుచున్నావు.

"పూజకుడవు నీవే - పూజింపబడునది నీవే - పూజాక్రియవు నీవే. అనే భావంతో అభేదబుద్ధితో పూజించుటయే సరియైన పద్ధతి. మరియు పుణ్యఫల ప్రదము. ఈ విధమైన భావముతో పూజించకుండుటయే అజ్ఞానము, మరియు పాపహేతువు. ఈ జ్ఞానరహస్యమును తెలుసుకుని - బిల్వపత్రరూపముతో "త్రిపుటి జ్ఞానమును" నీ పాదములచెంత నేను సమర్పించుచున్నాను. "శివోహం - శివోహం" అను మహావాక్య జ్ఞానమును, స్థిరపర్చునదియే బిల్వార్చనయగును.

పవిత్రమగు ఈశ్వర పూజకు ఈ "బిల్వపత్రము" సర్వశ్రేష్ఠమైనది, మరియు అతి పవిత్రమైనది. శివార్చనకు మూడు రేకులతోనున్న పూర్తి బిల్వదళముననే ఉపయోగించవలెను. ఒకసారి కోసిన బిల్వపత్రములు సుమారు 15 రోజులవరకు పూజార్హత కలిగియుండును. వాడిపోయినను దోషములేదు. కాని మూడురేకులు మాత్రము తప్పనిసరిగా ఉండవలెను.

ఏకబిల్వ పత్రంలోని మూడు రేకులలో ఎడమవైపునది బ్రహ్మ అనియు, కుడివైపునది విష్ణువనియు, మధ్యనున్నది సదాశివుడనియు, పురాణములలో తెలియుచున్నది. మరియు బిల్వదళములోని ముందుభాగమునందు అమృతమును, వెనుక భాగమున యక్షులును వుండుటచేత, బిల్వపత్రము యొక్క ముందుభాగమును శివునివైపు వుంచి పూజించాలి.

బిల్వవనము కాశీక్షేత్రముతో సరిసమానమైనది. అని శాస్త్రములలో తెలుపుచున్నారు. మారేడు చెట్లు వున్న చోట ఆ చెట్టు క్రింద శివుడు ఉంటాడు.

ఇంటి ఆవరణలో ఈశాన్యభాగమున మారేడు చెట్టు వున్నచో, ఆపదలు తొలగి సర్వైశ్వర్యములు కల్గును. తూర్పు వున్నచో సుఖప్రాప్తి కల్గును. పడమరవైపున వున్నచో సుపుత్రసంతానము కల్గును. దక్షిణవైపున వున్నచో యమబాధలు వుండవు.

"శ్లో॥ బిల్వానాం దర్శనం పుణ్యం। స్పర్శనం పాపనాశనం! అఘోర పాపసంహారం ఏకబిల్వం శివార్పణం! --- బిల్వపత్రము యొక్క దర్శనం వలన పుణ్యము లభించును. వాటిని స్పృశించుటవలన సర్వపాపములు నశించును. ఒక బిల్వపత్రమును భక్తిశ్రద్ధలతో శివునికి అర్పించుటవలన, ఘోరాతిఘోరమైన పాపములు సైతము నిర్మూలమగును. ఇట్టి త్రిగుణములు గల బిల్వదళమును నీకు అర్పించుచున్నాను. నన్ను అనుగ్రహింపుము.

- - - = = = - - -



శ్రీ బిల్వాష్టకమ్



లక్ష్మీదేవి తపస్సు వలన బిల్వవృక్షము పుట్టినది. అమెను 'బిల్వనిలయా' అని పిలుస్తారు.

01. త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధ(ష)మ్
త్రిజన్మ పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణమ్॥

త్రిగుణముల ఆకారము ధరించినవాడు, మూడు నేత్రములు కలవాడు, త్రిశూలము ఆయుధముగా కలవాడు, మూడు జన్మలలోని పాపములను హరించువాడు ఐన శివునికి మూడు ఆకులుగల బిల్వపత్రమును సమర్పించుచున్నాను.

నేను శివునికి బిల్వపత్రం సమర్పిస్తాను. ఈ పత్రంలో త్రిగుణాలు అనగా సత్త్వ రజో, తామస గుణాలు మూర్తిభవిస్తాయి. ఈ పత్రం మూడు నేత్రాల వంటిది. అలాగే సూర్యుడు, చంద్రుడు, అగ్ని వంటిది. ఈ పత్రం మూడు ఆయుధాలు వంటిది. గత మూడు జన్మల్లో చేసిన పాపాలను బిల్వపత్రం నాశనం చేస్తుంది. బిల్వపత్రంతో నేను శివున్ని పూజిస్తాను.

02. త్రిశాఖైః బి(ర్బి)ల్వ పత్రైశ్చ అ(హ్య)చ్ఛిద్రైః
కోమలైః శుభైః(ర్శుభైః)
త(శి)వపూజాం కరిష్యామి ఏకబిల్వం శివార్పణమ్॥

ఓ శివా! చీలికలులేని కోమలమైన శుభప్రదమైన మూడు శాఖలుగల బిల్వపత్రముతో నిన్ను పూజించు చున్నాను.

03. అఖండబిల్వపత్రేణ పూజితే నందికేశ్వరే
శుద్ధ్యంతి(శుద్ధ్యన్తి) సర్వపాపేభ్యః ఏకబిల్వం శివార్పణమ్॥

నేను శివునికి బిల్వపత్రం సమర్పిస్తాను. నేను నందికేశ్వరునికి బిల్వపత్రంతో పూజ చేయగా, అది పాపాల నుండి విముక్తి కలిగిస్తుంది.

04. సాలగ్రామ శిలామేకాం జాతు విప్రాయ యోఽర్పయేత్ 4
(శాళగ్రామ శిలామేకాం విప్రాణాం జాతు చార్పయేత్)
సోమయజ్ఞమహాపుణ్యం ఏకబిల్వం శివార్పణమ్

నేను శివునికి బిల్వపత్రం సమర్పిస్తాను. ఈ పత్రం మృదువైనది. మరియు నిష్కల్మషమైనది. ఈ పత్రం స్వయంగా సంపూర్ణమైనది. ఇది మూడు శాఖలు కలది. నేనుబిల్వపత్రంతో శివున్ని ఆరాధిస్తాను.

05. కోటికన్యా మహాదానం తిలపర్వత కోటయః।
కాంచనం శైలదానేన(క్షీలదానేన) ఏకబిల్వం శివార్పణమ్॥

కోటి కన్యాదానములు, కోటి తిలపర్వతములను, బంగారు కొండను దానమిచ్చిన ఎట్టి ఫలము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్వపత్రమును శివునికి అర్పించు చున్నాను.

06. కాశీక్షేత్ర నివాసంచ కాలభైరవ దర్శనం
ప్రయాగే మాధవం దృష్ట్వా(ష్ట్వ్యా) ఏకబిల్వం శివార్పణమ్॥

కాశీ క్షేత్రమునందు నివాసము, కాలభైరవుని దర్శనము, ప్రయాగ క్షేత్రమున మాధవుని దర్శనము వల్ల ఎట్టి ఫలితము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్వ పత్రము శివునికి అర్పించుచున్నాను.

07. ఇందువారే వ్రతం స్థిత్వా(కృత్వా) నిరాహారో మహేశ్వరః
నక్తం హౌ(హో)ష్యామి దేవేశ ఏకబిల్వం శివార్పణమ్॥

ప్రతి సోమవారము ఉపవాసవ్రతమాచరించి, రాత్రి హోమము చేసిన ఎట్టి ఫలితము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్వపత్రము శివునికి అర్పించు చున్నాను.

Kiron Type Institute

08. రామలింగ ప్రతిష్ఠాచ వైవాహిక కృతం తధా(తధీ)
తటాకాది(ని)చ సంతా(ధా)నం ఏకబిల్వం శివార్పణమ్॥

రామలింగ ప్రతిష్ట, వివాహమును నిర్వహించుట, ఎన్నో తటాకములు త్రవ్వించుట, పుత్రసంతతి కలిగియుండుట వలన ఎట్టి పుణ్యము కలుగునో అట్టి ఫలమునిచ్చు బిల్వపత్రము శివునికి అర్పించుచున్నాను.

09. అఖండ బిల్వ పత్రంచ ఆయుతం శివ పూజనం
కృతం నామ సహస్రేణ ఏకబిల్వం శివార్పణమ్॥

శివ సహస్రనామ పఠనముతో శివుని అర్చించడం వలన ఎట్టి ఫలము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్వపత్రము శివునికి అర్పించు చున్నాను.

10. ఉమయా సహదేవేశ నందివాహన మేవచ
భస్మలేపన సర్వాంగం ఏకబిల్వం శివార్పణమ్॥

నందివాహనుడు, పార్వతీ సమేతుడు, భస్మము పూయబడిన శరీరము కలవాడైన శివునికి బిల్వదళమును సమర్పించు చున్నాను.

11. సాలగ్రామేషు విప్రాణాం తటాకం దశకూపయోః
యజ్ఞకోటి సహస్రశ్చ(స్చ) ఏకబిల్వం శివార్పణమ్॥

బ్రాహ్మణులకు సాలగ్రామములు దానము చేయుట, పదికోట్ల తటాకములు త్రవ్వించుట, వేలకోట్ల యజ్ఞములు చేయుటవలన ఎట్టి ఫలము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్లపత్రము శివునికి అర్పించు చున్నాను.

12. దంతికోటి సహస్రేషు అశ్వమేథ(ధ) శత(వత)క్రతౌ
(దంతికోటి సహస్రాణి వాజపేయ శతాని చ)
కోటికన్యా మహాదానం ఏకబిల్వం శివార్పణమ్॥

అశ్వమేధముతో పాటు నూరు యజ్ఞములు చేసి, వేల కోట్ల ఏనుగులను దానమిచ్చుట, కోటిమంది కన్యలను దానము చేయుటవలన ఎట్టి ఫలితము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్వపత్రము శివునికి అర్పించుచున్నాను.

యజ్ఞాలు యాగాల కంటే బిల్వపత్ర సమర్పణ ఎంతో శక్తివంతమైనది.

13. లక్ష్మ్యాస్తమత ఉత్పన్నం మహాదేవస్య చ ప్రియమ్
బిల్వవృక్షం ప్రయచ్ఛామి ఏకబిల్వం శివార్పణమ్

బిల్వపత్రం లక్ష్మీదేవి చేత సృష్టించబడింది. బిల్వవృక్షంపై శివునికి ఎంతో అభిమానం. నేను బిల్వపత్రంతో శివున్ని ఆరాధిస్తాను.

14. పార్వత్యాః స్వేదసంజాతం మహాదేవస్య చ ప్రియమ్
బిల్వవృక్షం నమస్యామి ఏకబిల్వం శివార్పణమ్

15. బిల్వాణాం(నాం) దర్శనం పుణ్యమ్ స్పర్శనం పాపనాశనమ్
(దర్శనం బిల్వవృక్షస్య స్పర్శనం పాపనాశనమ్)
అఘోర పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణమ్॥

బిల్వదళమును దర్శించిన పుణ్యము కలుగును. దానిని తాకిన పాపము నశించును. ఘోర పాపములను నశింపజేయు బిల్వదళమును శివునికి అర్పించుచున్నాను.

బిల్వపత్ర దర్శనం మరియు బిల్వపత్ర స్పర్శ పాపాలను హరించును. నేను బిల్వపత్రంతో శివునికి పూజ చేస్తాను..

16. మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే
అగ్రత శ్శివరూపాయ ఏకబిల్వం శివార్పణమ్

బిల్వపత్రం క్రింది భాగం బ్రహ్మ, మధ్య భాగం విష్ణు మరియు అగ్ర భాగంలో శివుడు కొలువై ఉంటారు. బిల్వపత్రంతో నేను శివున్ని పూజిస్తాను.

17. సహస్ర వేద పాఠే(టే)షు బ్రహ్మ(హ్మ)స్థాపన ముచ్యతే
అనేక వ్రత కోటీనాం ఏకబిల్వం శివార్పణమ్॥

బ్రహ్మతత్వము స్థాపితమైన వేదపాఠములను వేలసార్లు పఠించుట వలన ఎట్టి పుణ్యము కలుగునో అట్టి ఫలమునిచ్చు ఒక్క బిల్వపత్రము శివునికి అర్పించుచున్నాను.

18. అన్నదాన సహస్రేషు సహస్రోప నయనం తథా
అనేక జన్మ పాపాని ఏకబిల్వం శివార్పణమ్॥

వేలాది మందికి అన్నదానము, వేయి ఉపనయనములు చేయించుట వలన ఎట్టి పుణ్యము కలుగునో అట్టి ఫలమునిచ్చు బిల్వపత్రము శివునికి అర్పించుచున్నాను. ఒక్క బిల్వపత్రము శివునికి సమర్పించినచో అనేక జన్మలలో చేసిన పాపము నశించును.

19. బిల్వాష్టక(బిల్వస్తోత్ర)మిదం పుణ్యం
యః పఠేత్ శివసన్నిధౌ
(సర్వపాప వినిర్ముక్తః శివలోక మవాప్నుయాత్)
శివలోకమవాప్నోతి ఏకబిల్వం శివార్పణమ్॥

అచంచలమైన భక్తితో శివుని సన్నిధిలో ఈ బిల్వస్తోత్రమును పఠించినవారికి శివలోకము ప్రాప్తించును.

-- ఇతి శ్రీ బిల్వాష్టకమ్ సంపూర్ణమ్ --

బిల్వదళమ్ (మారేడు)



మారేడు దళాన్ని సోమవారము, మంగళ వారము, ఆరుద్రానక్షత్రము, సంధ్యా సమయము, రాత్రి వేళలందు, శివరాత్రి రోజున, సంక్రాంతి రోజున, పండుగల సమయాన కోయకూడదు. కనుక ఈ దళాలను ముందు రోజు కోసి, భద్రపరచిన దళాలతో పరమశివుని పూజిస్తారు.

బిల్వ వృక్షము సాక్షాత్తు శివస్వరూపమని దేవతలు భావించెదరు. శివపురాణంలో బిల్వపత్రం మహిమను తెలిపే కథ ఉంది. ఒకనాడు శనిదేవుడు, శివుని దర్శించుటకై కైలాసమునకేగి పార్వతీ పరమేశ్వరులను దర్శించి భక్తితో స్తుతించాడు. అంతట శివుడు శనిదేవుని విధి ధర్మమును పరీక్షించు నెపమున నీవు నన్ను పట్టగలవా? అని ప్రశ్నించాడు. అందుకు శని మరనాటి సూర్యోదయము నుండి సూర్యాస్తమయ కాలము వరకూ శివుని పట్టి ఉంచగలనని విన్నవించాడు. అంత శివుడు మరునాటి ఉషోదయ కాలమున బిల్వవృక్షరూపము దాల్చి, అ వృక్షమునందు అగోచరముగా నివసించాడు. మహేశ్వరుని జాడ తెలియక పార్వతీదేవితో సహా దేవతలందరు ముల్లోకములనూ గాలించారు. వారెవ్వరికి ఆ మహేశ్వరుని జాడగానీ, శనిదేవుని జాడగానీ తెలియలేదు. ఆనాటి సూర్యాస్తమయ సంధ్యాకాలము గడచిన పిదప పరమేశ్వరుడు బిల్వ వృక్షము నుండి సాకార రూపముగా బయలు వెడలినాడు. మరుక్షణమే శనిదేవుడు అచట ప్రత్యక్షమైనాడు. "నన్ను పట్టుకోలేకపోయావే?" అని పరమేశ్వరుడు ప్రశ్నించగా శనిదేవుడు నమస్కరించి "నేను పట్టుటచేతనే గదా, లోకారాధ్యులు తమరు ఈ బిల్వ వృక్షరూపముగా ఇందులో దాగి వసించినారు. అన్నా. శనిదేవుని విధి నిర్వహణకు, భక్తి ప్రపత్తులకు మెచ్చిన శివుడు 'ఈశ్వరుడినైన నన్నే కొద్దికాలము పట్టి, నా యందే నీవు వసించి యుండుటచేత నేటినుండి నీవు 'శనీశ్వరుడు' అను పేర ప్రసిద్ధి నొందగలవు. అంతట శని దోషమున్న వారు, ఆ దోషపరిహారార్థము నన్ను బిల్వ పత్రములతో పూజించిన దోష నివృత్తి జరుగును. బిల్వ పత్ర పూజ చేత శివభక్తులైన వారిని ఈ శనీశ్వరుడు బాధించడు, అని అభయమిచ్చెను.

– – – = = = – – –

శ్రీ బిల్వాష్టకమ్

01. త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధ(ష)మ్
త్రిజన్మ పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణమ్॥
02. త్రిశాఖైః బి(ర్బి)ల్వ పత్రైశ్చ అ(హ్య)చ్ఛిద్రైః కోమలైః శుభైః(ర్శుభైః)
త(శి)వపూజాం కరిష్యామి ఏకబిల్వం శివార్పణమ్॥
03. అఖండబిల్వపత్రేణ పూజితే నందికేశ్వరే
శుద్ధ్యంతి(శుద్ధ్యన్తి) సర్వపాపేభ్యః ఏకబిల్వం శివార్పణమ్॥
04. సాలగ్రామ శిలామేకాం జాతు విప్రాయ యోఽర్పయేత్
(శాళగ్రామ శిలామేకాం విప్రాణాం జాతు చార్పయేత్)
సోమయజ్ఞమహాపుణ్యం ఏకబిల్వం శివార్పణమ్
05. కోటికన్యా మహాదానం తిలపర్వత కోటయః।
కాంచనం శైలదానేన(క్షీలదానేన) ఏకబిల్వం శివార్పణమ్॥
06. కాశీక్షేత్ర నివాసంచ కాలభైరవ దర్శనం
ప్రయాగే మాధవం దృష్ట్వ(ష్ట్వ) ఏకబిల్వం శివార్పణమ్॥
07. ఇందువారే వ్రతం స్థిత్వా(కృత్వా) నిరాహారో మహేశ్వరః
నక్తం హౌ(హో)ష్యామి దేవేశ ఏకబిల్వం శివార్పణమ్॥
08. రామలింగ ప్రతిష్ఠాచ వైవాహిక కృతం తధా(తథ్)
తటాకాది(ని)చ సంతా(ధా)నం ఏకబిల్వం శివార్పణమ్॥
09. అఖండ బిల్వ పత్రంచ ఆయుతం శివ పూజనం
కృతం నామ సహస్రేణ ఏకబిల్వం శివార్పణమ్॥
10. ఉమయా సహదేవేశ నందివాహన మేవచ
భస్మలేపన సర్వాంగం ఏకబిల్వం శివార్పణమ్॥
11. సాలగ్రామేషు విప్రాణాం తటాకం దశకూపయోః
యజ్ఞకోటి సహస్రశ్చ(స్చ) ఏకబిల్వం శివార్పణమ్॥
12. దంతికోటి సహస్రేషు అశ్వమేధ(ధ) శత(వత)క్రతౌ
(దంతికోటి సహస్రాణి వాజపేయ శతాని చ)
కోటికన్యా మహాదానం ఏకబిల్వం శివార్పణమ్॥
13. లక్ష్మ్యాన్తమత ఉత్పన్నం మహాదేవస్య చ ప్రియమ్
బిల్వవృక్షం ప్రయచ్ఛామి ఏకబిల్వం శివార్పణమ్
14. పార్వత్యాః స్వేదసంజాతం మహాదేవస్య చ ప్రియమ్
బిల్వవృక్షం నమస్యామి ఏకబిల్వం శివార్పణమ్
15. బిల్వాణాం(నాం) దర్శనం పుణ్యమ్ స్పర్శనం పాపనాశనమ్
(దర్శనం బిల్వవృక్షస్య స్పర్శనం పాపనాశనమ్)
అఘోర పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణమ్॥
16. మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే
అగ్రత శ్శివరూపాయ ఏకబిల్వం శివార్పణమ్
17. సహస్ర వేద పాఠే(టే)షు బ్రహ్మ(హ్మ)స్థాపన ముచ్యతే
అనేక వ్రత కోటీనాం ఏకబిల్వం శివార్పణమ్॥
18. అన్నదాన సహస్రేషు సహస్రోప నయనం తధా
అనేక జన్మ పాపాని ఏకబిల్వం శివార్పణమ్॥
19. బిల్వాష్టక(బిల్వస్తోత్ర)మిదం పుణ్యం యః పఠేత్ శివసన్నిధౌ
(సర్వపాప వినిర్ముక్తః శివలోక మవాప్నుయాత్)
శివలోకమవాప్నోతి ఏకబిల్వం శివార్పణమ్॥

-- ఇతి శ్రీ బిల్వాష్టకమ్ సంపూర్ణమ్ --



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)